నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 7 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 7, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12

### రామన్న డాన్స్.. యూత్ ఫుల్ ఖుష్



ఎల్లారెడ్డిపేటలో యువ ఆత్మీయ సమ్మేళనంలో వేదికపై యువ నాయకులతో కలిసి 'దేఖ్‌లేంగే' పాటపై స్టెప్పులు వేస్తున్న మంత్రి కేటీఆర్



ఎల్లారెడ్డిపేటలో యూత్ నాయకుడు చెక్కపల్లి మహేశ్ అందించిన విల్లుతో మంత్రి కేటీఆర్

# గెలిచేది మనమే..

## సీఎం అయ్యేది కేసీఆరే

### నన్ను కాపాడేది మీరే.. గెలిపించేది మీరే

నాకు సిరిసిల్ల మీద ఏం ఫికర్ లేదు. నా బలం, బలగం మీరే. నన్ను కాపాడేది, గెలిపించేది మీరే. మీ దయ ఉన్నంత కాలం ఇక్కడి గడ్డపై గులాబీ జెండా ఎగురుతుంది. నిన్ననే విరాట్ కోహ్లీ సెంచరీకొట్టి సచిన్ రికార్డును సమం చేసిండు. మనం కూడా సెంచరీ కొడుదాం. సిరిసిల్ల నుంచే జైత్రయాత్ర మొదలు పెడుదాం. కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దాం.

- మంత్రి కేటీఆర్







ఎల్లారెడ్డిపేటలో యువ ఆత్మీయ సమ్మేళనంలో యువనాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

- మన సినిమా బ్లాక్ బాస్టర్.. ప్రతిపక్షాలది అట్టర్ ప్లాప్
- కాంగ్రెస్ అరవై ఏండ్లలో చేసిందేమీ లేదు
- ఇప్పుడు ఆరు గ్యారెంటీలంటూ మళ్లీ మోసం చేస్తోంది
- ఈ ప్రాంతాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా మారుస్తా
- వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా
- రానున్న రోజుల్లో యువతకు నైపుణ్యశిక్షణ, పరిశ్రమలతో ఉపాధి కల్పిస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- వేములవాడ, ఎల్లారెడ్డిపేటలో యువ ఆత్మీయ సమ్మేళనాలు

11లో..

'కాంగ్రెస్ రాష్ట్రాన్ని అరవై ఏండ్లు పాలించి ఒరగబెట్టిందేమీ లేదు. ప్రజలను నిండా ముంచి, అరిగోసపెట్టింది. వాళ్లు చేయని అభివృద్ధిని కేసీఆర్ పదేండ్లలో చేసినందుకు పగబట్టింది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్‌ల నుంచి టూరిస్టులను దించుతున్నది. ఇంకా ఆపార్టీ నేతలు తియ్యటి మాటలు చెప్పుకుంటూ, ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలంటూ వస్తున్నరు. ఎవరేం చేసినా గెలిచేది మనమే.. సీఎం అయ్యేది కేసీఆరే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వేములవాడ, ఎల్లారెడ్డిపేట యువ ఆత్మీయ సమ్మేళనాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేశారు. ఇక్కడి యువతకు రానున్న రోజుల్లో నైపుణ్య శిక్షణతో పాటు పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసానిచ్చారు. వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపిస్తే, నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తన భుజాలపై వేసుకుంటానని ప్రకటించారు.

- వేములవాడ/సిరిసిల్ల/ఎల్లారెడ్డిపేట/తెలంగాణ చౌక్, నవంబర్ 6

వేములవాడ యువ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరుతున్న మంత్రి కేటీఆర్

### ఒక్క అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

కాంగ్రెస్ తెలంగాణను ముంచింది. ఆ పార్టీ నాయకులు ఇప్పుడు మరో అవకాశం ఇవ్వాలని అడుగుతున్నరు. ఏండ్ల కొద్ది అధికారంలో ఉన్నప్పుడు చేయనోళ్లు ఇప్పుడు చేస్తరా..? యువత ఆలోచించాలి. మరోసారి నమ్మితే మోసపోతం. బీఆర్ఎస్ సర్కారే మనకు శ్రీరామ రక్ష. ఒకసారి అవకాశం ఇవ్వండి. మరింత అభివృద్ధి చేస్తా. పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేసి మధ్య మానేరు నిర్వాసిత యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తా.

- చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి



### యువత నడుం బిగించాలి

యువత భవిష్యత్తు కోసమే సీఎం కేసీఆర్ 23 ఏండ్ల క్రితం ఎందరో మేధావులను కూడగట్టి, కలుపుకొని ఉద్యమం చేసిండు. పదమూడేళ్లు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిండు. తొమ్మిదిన్నరేండ్లలోనే అద్భుతంగా మార్చిండు. తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపితే కాంగ్రెస్, బీజేపీలు కండ్లుమండించుకుంటున్నయి. జీర్ణించుకోలేక అసత్యప్రచారాలు చేస్తున్నయి. మీ అందరికీ ఒకటే చెబుతున్న. ఎవరి మాటలూ నమ్మద్దు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి మరోసారి బీఆర్ఎస్‌కు పట్టంగట్టేలా యువత నడుంబిగించాలి. అభ్యర్థులను గెలిపించుకోవాలి.

- బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు

### లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలి

తెలంగాణ రాకముందు రైతుల బాధలపై రాసిన పాటలు ఈ రోజు తారుమారైనయి. బీడుభూములు, పచ్చని పొలాలుగా మారినయి. ఉద్యమకారులకు బీఆర్ఎస్ మంచి అవకాశాలిచ్చి గౌరవిస్తే, రేవంత్‌రెడ్డి మాత్రం అడ్డకూలీలుగా చిత్రీకరించడం ఆయన అహంకారానికి నిదర్శనం. ఆయనకు మా సత్తా ఏంటో చూపిస్తం. తెలంగాణ మళ్లీ ఢిల్లీ నాయకుల చేతుల్లోకి పోకుండా కాపాడుకోవాల్సింది యువతే. అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలి. కంటి రెప్పలా కాపాడుకునే మన నాయకుడిని లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలి.

- దరువు ఎల్లన్న, తెలంగాణ ఉద్యమ నేత



# యువోత్సాహం

## వేములవాడ, ఎల్లారెడ్డిపేటలో యువ ఆత్మీయ సమ్మేళనాలు గ్రాండ్ సక్సెస్

- ప్రసంగంతో ఉర్రూతలూగించిన రామన్న
- ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం
- మేమున్నామంటూ యూత్ మద్దతు

..మధ్యపేజీలో